## సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 161, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 ఆదివారం, 26-11-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


## రాజ్యాంగ గ్రంథాన్ని ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహణ కల్పించాలి...



● డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహణ కల్పించాలి.

● సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫిలి

నవంబర్ 26 న రాజ్యంగ దినోత్సవం సందర్బంగా , జాతీయ న్యాయ దినోత్సవం సందర్బంగాలి

డోన్ పట్టణం బీ- ఎందరో మహనీయుల త్యాగఫలం మన దేశ స్వాతంత్ర్యం. మన భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి బ్రిటీషర్ల పాలన నుంచి మన భారతమాతకు విముక్తి కల్పించేందుకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా అర్పించిన ప్రతి ఒక్క మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం సిద్దించి 77సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాము అయితె మన భారతదేశంలో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. నిజానికి పూర్వం మన పెద్దలు రామాయణం,మహా భారతం ,ఖురాన్, బైబుల్ గ్రంథాలను చదివేవారు పిల్లలతో చదివించేవారు. అయితే అతి ముఖ్యమైన మన భారత రాజ్యాంగ గ్రంథం పై ప్రతి ఒక్కరికి పూర్తి స్ధాయి లో అవగాహణ కల్పించాలని మన భారత ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు.

భారత ప్రభుత్వం మన దేశ ప్రజలందరికి ప్రతి కుటుంబానికి ఒక గ్రంథం ఇవ్వాలని అలాగే దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్తాయి లో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో మంచి ఏదో తెలుస్తుంది.

తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుంది. భారత ప్రభుత్వం, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, మేధావులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు అందరు సంయుక్తంగా కలిసి మన దేశ ప్రజలందరికి మన రాజ్యాంగ గ్రంథంలోని ముఖ్యమైన అంశాలను అవగాహణ కల్పించే ఏర్పాటు చేయించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. మన రాజ్యాంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదన్నారు.

## సత్య సాయి బాబా సేవలు అందరికీ ఆదర్శనీయం




లక్షల

● క్షయ రోగులను ఆదుకునేందుకు ముందుకు...

● క్షయ రోగులను ఆదుకునేందుకు ముందుకు రండి

● కార్పొరేట్ యాజమాన్యాలకు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ కృష్ణబాబు వినతి


అమరావతి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా క్షయ రోగులకు అదనపు పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు రావాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ఎపి ఐఐసి టవర్స్‌ని తన ఛాంబర్లో కొహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంఎస్ ఎన్ రెడ్డి క్షయ రోగులకు బలవర్ధక ఆహారాన్ని అందచేసేందుకు కనెక్ట్ టు ఆంధ్రా సంస్థ సిఇఓ శివశంకర్ ద్వారా శుక్రవారం కృష్ణ బాబు కు రు.40 లక్షల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ స్ఫూర్తితో క్షయరోగులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందచేసేందుకు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పర్చేందుకు , మెరుగైన సేవలందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఉ స్తున్నారన్నారు. టిబి రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు.

నిధుల సేకరణలో కీలక పాత్ర పోషిస్తున్న కనెక్ట్ టు ఆంధ్రా సిఇఓకు ఈ సందర్భంగా కృష్ణ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె. నివాస్ మాట్లాడుతూ 33,745 మంది టీబీ రోగులకు అదనపు పోషాకాహారం నిమిత్తం ఫుడ్ బాస్కెట్లను అందచేశామన్నారు. ఎన్టిఆర్, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలలో రానున్న ఆరు నెలల కాలంలో మరో 2,417 మంది టిబి రోగులకు రు. 78 విలువైన ఫుడ్ బాస్కెట్లను అందచేయనున్నామని తెలిపారు. జాయింట్ డైరెక్టర్ (టిబి) డాక్టర్ టి రమేష్ మాట్లాడుతూ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నివాస్ గారి సూచనల మేరకు రాష్ట్రంలోని నిరుపేద టిబి రోగులను ఆదుకునేందుకు నిక్షయ్ మిత్రలుగా రిజిస్టర్ చేసుకోవాలని తాము కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

కొహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కనెక్ట్ టు ఆంధ్రా సంస్థ సమన్వయంతో టిబి రోగులకు బలవర్ధక ఆహారాన్ని అందచేసేందుకు సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇటీవలే ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావుకు తాము రు.38 లక్షల విరాళాన్ని అందచేశామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ సిఎస్ఆర్ కార్యకలాపాల సమన్వయ కర్త పిఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం భారీ వర్షాలు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** కృష్ణా, బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది.



బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్, పరిసర ప్రాంతాల్లో ఈనెల 25న తుఫాను ఆవర్తనం చెందే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఈ నెల 26 నాటికి ఆ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడవచ్చని వెల్లడించింది. అనంతరం ఇది పశ్చిమ - వాయువ్య దిశగా ప్రయాణించి ఈశాన్య బంగాళాఖాతం, అండమాన్ పరిసరాల్లో ఈ నెల 27 నాటికి వాయుగుండంగా బలహీన పడుతుందని పేర్కొంది.

తమిళనాడు, కేరళ పరిసరాల్లో సముద్రమట్టానికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో మరో తుఫాను ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిస అవకాశం ఉందని వెల్లడించింది. ఈ ప్రభావంతో మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ



56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తున్నముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మిని (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం నుంచి విశ్రాంత అధ్యాపకులు, తిరుపతిలోని ఎస్‌వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్ ) తోపాటు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఎస్ వి కోటా రెడ్డి , యూనివర్సిటీ లైబ్రేరియన్ డా॥ సిహెచ్. వీరాంజనేయులు

**రాజధాని వార్తలు, అమరావతి:** విఐటి–ఏపి విశ్వవిద్యాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ది. 20, నవంబర్ 2023 నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మిని (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం విశ్రాంత అధ్యాపకులు, తిరుపతిలోని ఎస్‌వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్) హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛా భారతదేశం కోసం స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు భారతదేశ స్వాతంత్ర్యం వైపు ప్రజలను ప్రేరేపించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయని, ప్రజలలో పఠన అలవాట్లను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు ఈ రోజుల్లో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ వనరుల ప్రభావంతో పఠన అలవాట్లు క్షీణించాయి మరియు సరైన అంశాన్ని ఎంపిక చేయడం నుండి పరిశోధనపై పరిశోధన స్కాలర్‌లు మరియు మార్గదర్శకులకు ఆమె కొన్ని విలువైన విషయాలు తెలియచేసారు.

విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఎస్ వి కోటా రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యలో విఐటి-ఎపి యూనివర్శిటీ లైబ్రరీ పాత్రను తెలియచేస్తూ యెన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను కూడా తెలియచేసారు.

యూనివర్సిటీ లైబ్రేరియన్ డా. సిహెచ్. వీరాంజనేయులు IEEE-IEL, Elsevier Science Direct, Springer, Web of Science, Bentham Science మొదలైన వివిధ ప్రింట్ మరియు ఈ-జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌లు మరియు విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించి లైబ్రరీలో అందుబాటులో ఉన్న వివిధ ఈ-పుస్తకాలపై మాట్లాడారు.

చివరిగా డా.వినిత్ సరోహా (కస్టమర్ కన్సల్టెంట్, ఎల్సేవియర్ సైన్స్ డైరెక్ట్ ) ద్వారా ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ మరియు ఇ-డేటాబేస్‌ల పరంగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు మరియు ఫ్యాకల్టీ సభ్యులకు ఓరియెంటేషన్ సెషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# 'యూఎఫ్ఓ' కలకలం..రఫేల్ జెట్స్ గాలింపు



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** మణిపూర్ రాజధాని ఇంఫాల్ లో యూఎఫ్ఓ (అన్ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్) గురుపట్టని ఎగిరే వస్తువు కనిపించిందని, దీంతో భారత ప్రభుత్వం రఫేల్ యుద్ధ విమానాలను పంపిందని సోషల్ మీడియోలో దృశ్యాలు హల్ చెల్ చేస్తున్నాయి.

మణిపూర్ రాజధాని ఇంఫాల్ ఎయిర్పోర్ట్కు సమీపంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఒక యూఎఫ్ఓ కనిపించిందని వార్తలు వచ్చాయి. దీంతో పలు కమర్షియల్ ఫ్లైట్స్ రాకపోకలకు ఇబ్బంది కలిగింది. కొంతసేపటి తర్వాత.. విమానాల కార్యకలాపాలు యథాతథంగా కొనసాగాయి. మణిపూర్లో యూఎఫ్ఓ కనిపించిందన్న వార్తతో.. అక్కడికి సమీపంలోని ఓ ఎయిర్బేస్ నుంచి రెండు రఫేల్ విమానాలు గాలింపు చర్యలు చేపట్టాయని రక్షణ శాఖ అధికారి మీడియాకు చెప్పినట్లు సమాచారం. "రఫేల్లో అడ్వాన్స్ సెన్సార్లు ఉన్నాయి. యూఎఫ్ఓలు కనిపించాయని చెబుతున్న ప్రాంతంలో రఫేల్ విమానాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కానీ అక్కడ వాటికి ఏం కనిపించలేదు," అని ఆ డిఫెన్స్ అధికారి వెల్లడించారు.

భారత వాయుసేనకు చెందిన ఈస్టెర్న్ కమాండ్ తాజా పరిణామాల మధ్య ఒక కీలక ప్రకటన చేసింది"ఇంఫాల్ విమానాశ్రయం నుంచి అందిన విజువల్ ఇన్పుట్స్ ఆధారంగా ఎయిర్ డిఫెన్స్ రెస్పాన్స్ సిస్టెమ్ని యాక్టివేట్ చేశాము. ఆ తర్వాత.. యూఎఫ్ఓగా చెబుతున్న ఆ చిన్న పరికరం.. కనిపించలేదు," అని ట్వీట్ చేసింది.

ఇలాంటి వార్తలు ఎక్కువగా అమెరికాలో వినిపిస్తుంటాయి. ఆరు నెలల క్రిందట ఒక పెద్ద బెలూన్ వచ్చిందని, మొదట అంతుబట్టని ఎగిరే వస్తువుగా దానిని భావించినప్పటికీ ఆపై చైనా నిఘా బెలూన్ గా గుర్తించి పేల్చివేశామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

RAJADHANIVARTALU.COM

# యువకుల ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకా కారణం కాదు!



రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: దేశ యువకుల్లో ఆకస్మిక మరణాల ప్రమాదాన్ని కొవిడ్ టీకాలు పెంచాయన్న వాదనలు సరికావని ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) వెల్లడించింది. పోస్ట్ కొవిడ్ హాస్పిటలైజేషన్, లైఫ్స్టైల్, కుటుంబంలో ఆకస్మిక మరణాలు, అప్పటివరకు వెలుగులోకి రాని అనారోగ్యాలు వంటివి కారణమని వివరించింది.

ఇందుకోసం దేశవ్యాప్తంగా 47 ఆసుపత్రుల్లో పరిశోధనలు చేసింది. 2021 అక్టోబర్- నుంచి 2023 మార్చ్ మధ్య కాలంలో ఆకస్మికంగా మరణించిన 18-45ఏళ్ల వారి ఆరోగ్య చరిత్రను పరిశీలించింది. వారి కొవిడ్ టీకాలు ముందు పరిస్థితులు, అనంతర పరిస్థితులు, కుటుంబంలో ఆకస్మిక మరణాలు, స్మోకింగ్, డ్రగ్స్ అలవాట్లు (మరణానికి 48గంటల ముందు వరకు) వంటి అంశాలపై డేటాను సేకరించింది.

"ప్రస్తుతం స్మోక్ చేస్తున్నారా లేదా? మద్యం తాగుతున్నారా? డ్రగ్స్ తీసుకుంటున్నారా? వంటివి ఆకస్మిక మరణాలకు కారణాలుగా ఉన్నాయి. ఆ అలవాట్లేవీ లేని వారితో పోల్చుకుంటే అలవాట్లు ఉన్న వారు ఆకస్మిక మరణానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంది," అని ఐసీఎంఆర్ అధ్యయనం పేర్కొంది. కొవిడ్ అనంతరం దేశంలో ఆకస్మిక మరణాలు పెరుగుతున్నాయని, వీరిలో యువకులే ఎక్కువగా ఉన్నారన్న నివేదికలను దృష్టిలో పెట్టుకుని ఈ స్టడీని నిర్వహించింది ఐసీఎంఆర్.

ఆకస్మిక మరణాలకు, కోవిడ్ మధ్య ఏదైనా లింక్ ఉందా? అన్న విషయంపై ప్రస్తుతం క్లారిటీ లేదని ఐసీఎంఆర్ అధ్యయనం వెల్లడించింది. భారత్ యువకుల ఆకస్మిక మరణాలపై ఇప్పటివరకు పెద్దగా దర్యాప్తు జరగలేదని పేర్కొంది.అయితే, కొవిడ్ కారణంగా గుండె సమస్యలు, గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఐసీఎంఆర్ అధ్యయనం వెల్లడించింది. కానీ ఇవి లేకుండా రోగులు ఆకస్మిక మరణానికి గురయ్యే అవకాశాలు చాలా తక్కువని స్పష్టం చేసింది.




# రిమోట్ ఓటీటీ సంస్థలపై బీజేపీ పెత్తనం

- **సామాజిక మాధ్యమాలపైనా నియంత్రణ**
- **బెదిరింపులతో బేజారవుతున్న ప్రసార కంపెనీలు**

న్యూఢిల్లీ : చలనచిత్రాలు, వెబ్ సిరీస్లను ఓటీటీలో ప్రసారం చేసే అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్ఫ్లిక్స్ వంటి సంస్థలపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ దొడ్డిదారిన పెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ సంస్థలు ప్రసారం చేసే భారతీయ కార్యక్రమాలు తమ ఇష్టానుసారమే రూపొందాలని, లేకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బెదిరిస్తున్నాయి. అంతేకాక ప్రజల నుండి కూడా ఒత్తిడి వచ్చేలా పథకాలు రచిస్తున్నాయి. ఇక బీజేపీ, దాని అనుబంధ సంస్థలు తమ హిందూత్వ అజెండాను వ్యాప్తి చేసేందుకు సామాజిక మాధ్యమం వాట్సప్ను ఉపయోగించుకుంటున్నాయి. మరోవైపు ట్విట్టర్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను, వినిపించే అసమ్మతి గళాన్ని అణచివేసేందుకు అధికార యంత్రాంగాన్ని ప్రయోగిస్తున్నాయి. తెర వెనుక జరుగుతున్న ఈ తతంగంపై 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక జరిపిన పరిశోధనలో అనేక వాస్తవాలు వెలుగు చూశాయి.

ప్రసారాలపై ఉక్కుపాదం

ఓటీటీలో సినిమాలు, సిరీస్లను ప్రదర్శించే సంస్థలపై కేంద్రం స్వీయ నిర్బంధాన్ని విధిస్తోందని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. మన దేశంలోని నెట్ఫ్లిక్స్, ప్రైమ్ వీడియో కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, వారి న్యాయవాదులపై కమలనాథుల పెత్తనం పెరిగిపోతోంది. బీజేపీ లేదా హిందూ సంస్థలకు భిన్నమైన ప్రస్తావనలు చేయరాదని ఆదేశాలు జారీ అవుతున్నాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. దేశంలో తమకు ప్రతికూలమైన రాజకీయ, మతపరమైన, కులపరమైన అంశాలను ప్రసారం చేయకుండా నిషేధం విధిస్తున్నారు. ఒకవేళ అలాంటివి ప్రసారమవుతున్నా మధ్యలోనే నిలిపివేస్తున్నారు. చిత్రీకరణ పూర్తయి ప్రసారానికి సిద్ధంగా ఉన్న సిరీస్లను, చిత్రాలను కూడా నెట్ఫ్లిక్స్, ప్రైమ్ వీడియో అనుమతించడం లేదు. ఈ తతంగం అంతా కేంద్రం, బీజేపీ పెద్దల కనుసన్నల్లోనే జరుగుతోంది. ఇది 'కనిపించని సెన్సార్షిప్' అని సినీ దర్శకుడు అనురాగ్ కశ్యప్ వ్యాఖ్యానించారు.సిరీస్ల ప్రదర్శన విషయంలో ప్రభుత్వం పలు ఆంక్షలు విధిస్తూ నిబంధనలు జారీ చేస్తోంది. ఇక పోలీసుల నుండి హెచ్చరికలు సరేసరి. రాజకీయ నేపథ్యంతో ప్రైమ్ వీడియో నిర్మించిన 'టాండవ్' సిరీస్పై ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఆ సంస్థలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని వెంటనే వెళ్లిపోవాలని, పాస్పోర్టును అప్పగించాలని పోలీసులు బెదిరించారు. టాండవ్కు పట్టిన గతే తమకూ పట్టకుండా నిర్మాణ సంస్థలు జాగ్రత్తలు తీసుకోవాలని నెట్ఫ్లిక్స్ ఇండియాలో ప్రొడక్షన్ మేనేజ్మెంట్ డైరెక్టర్గా పనిచేసిన పార్థ్ అరోరా సూచించారు. కంపెనీలు తమ ప్రాజెక్టులను సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వ కర్ర పెత్తనం కారణంగా అనేక ఇతర ప్రాజెక్టులు సైతం అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రభుత్వ పనితీరుపై వ్యాఖ్యలు చేస్తూ, దేశ రాజకీయాలను సునిశితంగా విమర్శించిన 'గార్మెంట్' అనే సిరీస్ చిత్రీకరణ పూర్తయినా ప్రదర్శనకు నోచుకోలేదు. ముంబయి నగరంపై రాసిన 'మాగ్జిమమ్ సిటీ' అనే నాన్-ఫిక్షన్ పుస్తక ప్రచురణను కూడా నిలిపేశారు.

2021 నుండే ఆంక్షలు మొదలు

ఓటీటీ వేదికలపై నియంత్రణ కోసం మోడీ ప్రభుత్వం, బీజేపీ 2021 ప్రారంభంలోనే ప్రయత్నాలు ప్రారంభించాయి. సినిమాలు, సిరీస్లు ప్రసారం చేసే కంపెనీలు స్వీయ నియంత్రణ పాటించేలా కొన్ని మార్గదర్శకాలు విడుదలయ్యాయి. వీటి ప్రకారం వీక్షకుల ఫిర్యాదులను ఆయా కంపెనీలు పక్షం రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుంది. లేకుంటే పరిశ్రమకు సంబంధించిన కమిటీ కానీ లేదా వివిధ మంత్రిత్వ శాఖల సిబ్బందితో కూడిన ప్రభుత్వ కమిటీ కానీ వాటిని వీక్షిస్తాయి. ఓటీటీ వేదికలపై ప్రభుత్వం ఈ విధంగా పెత్తనం చెలాయించడానికి ఆయా కంపెనీలు ఆర్జిస్తున్న ఆదాయం కూడా ఓ కారణం. దేశంలో సిరీస్లు, చిత్రాలు ప్రదర్శిస్తున్న సంస్థల ఆదాయం గత సంవత్సరం 2.6 బిలియన్ డాలర్లు ఉండగా 2030 నాటికి అది 13 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అందుకే అవి ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకోక తప్పడం లేదు.

2019లో తొలి ఫిర్యాదు

ఓటీటీ సంస్థలు ప్రసారం చేస్తున్న సిరీస్లపై 2019లో హిందూత్వ వాది రమేష్ సోలంకి తొలిసారిగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓటీటీలపై ఎలా ఒత్తిడి చేయాలన్న విషయంపై చర్చించేందుకు తన వంటి హిందూ జాతీయతావాదులతో కూడిన వందలాది వాట్సప్, ఫేస్బుక్ గ్రూపులు సమావేశమయ్యాయని వాషింగ్టన్ పోస్ట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. ఈ గ్రూపు సభ్యులు ప్రపంచమంతటా విస్తరించి ఉన్నారని చెప్పారు. సోలంకీ గత సంవత్సరం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. తప్పు చేసినా, గీత దాటినా శిక్ష తప్పదన్న విషయాన్ని ప్రైమ్ వీడియో, నెట్ఫ్లిక్స్ అర్థం చేసుకున్నాయని, గుణపాఠం నేర్చుకున్నాయని వివరించారు. 'నీ తలపై తుపాకీ గురి పెట్టి ఉంది. అది ఎప్పుడైనా పేలుతుంది' అని ఓ దర్శకుడు తాజా పరిస్థితిపై వ్యాఖ్యానించారు. దేశంలోని మీడియాను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం ఈ ఏడాది వివాదాస్పద 'ప్రసార సర్వీసుల నియంత్రణ' బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# సామాజిక అభద్రత

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు భారీ జీతాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారికి పెద్ద మొత్తంలో పొదుపు చేసుకొనే అవకాశం. ఆదాయం పెరగటంవల్ల గ్రామాలనుండి పిల్లల చదువులపేరుతో కాపురాలు బస్తీలకు మారుస్తున్న పరిస్థితులు. జీతాలు పెరిగాయిగా విధులు సరిగ్గా నిర్వహిస్తున్నారనుకొంటె పెద్ద పొరపాటు. పనిని పక్కతోవ పట్టిస్తూ వడ్డీ వ్యాపారం, పెద్దిల్లు చిన్నిల్లు,బార్లు బీర్లు వైపుచూస్తున్న తుంటరి చూపులు. ఇవి స్వయంగా నా శేత్ర స్థాయి సునిశిత పరిశీలనలో నిగ్గుతేలిన నిజాలు, నగ్న సత్యాలు.

ఎలక్ట్రిక్ లైన్ మాన్ , నెలకు 5 నుండి 6 వేలు చెలిస్తూ అసిస్టెంట్ ని పెట్టుకొని పని నడిపించడం, దీనిని పనివత్తిడి ఎక్కువగా ఉ ఒడటంవల్ల తన జేబునుండి ఖర్చుపెట్టి ప్రజాసేవ చేస్తునట్టు బిల్డ్ అప్ , అదేవిధంగా ప్రాథమిక పాఠశాల టీచర్ నెలకు తన జేబు నుండి పెద్ద మొత్తం చెలిస్తూ సహాయకుడిని నియమించుకొని స్కూలు నడుపుతున్న తీరు, ఇవి నేను స్వయంగా గ్రామాల్లో తిరిగితెలుసుకొన్న విషయాలు. వీటిని అవసరం ఉంది , ప్రభుత్వం నుండి సదుపాయాలు లేవు కాబట్టి పెట్టుకున్నారు, వారు త్యాగధనులు మంచి పని చేస్తున్నారు అని సమర్థిస్తున్న పై అధికారులతీరు విస్మయానికి గురిచేసింది. ఇలా సమాజసేవ పేరుతో సహాయకులను పెట్టుకొని వారితో బాధ్యతలు నిర్వహిస్తున్న అనేకమంది, వృత్తి ధర్మాన్ని పక్కన పెట్టి పై అధికారులకు చెక్క భజన చేయడం, స్థానిక నాయకులు, శాసనసభ్యుల చుట్టూ చక్కర్లు కొట్టుకొంటూ పైరవీలు చేసి తమ ఉద్యోగభద్రతతో పాటు పెద్దమొత్తంలో వెనకేయటం, శేత్ర స్థాయిలోని దిగజారిన, జవాబుదారీతనం లేని రెవిన్యూ, విద్య, వైద్య, పశువైద్య, వ్యవసాయ మరియు అనేక శాఖల వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతుంది.

జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలువుతీరిన ప్రభుత్వం , ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందుబాటులోకి తేవాలి, ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ కావాలి అని భావించి గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టడం, 50 కుటుంబాలకు ఒక వాలంటీరు లెక్కన నియమించడం, లక్షకు పైచిలుకు ఉద్యోగాలు గ్రామ సచివాలయాల్లో నియమించడం జరిగింది. అంతే కాకుండా అనేక శాఖల్లో జీతాలు పెంచడం జరిగింది.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నిజం కావాలంటే ఈ వ్యవస్థ శేత్ర స్థాయిలో బలపడి ,జవాబుదారీతనం పెంచి సమర్థవంతంగా పనిచేయాలి.


ఇప్పుడు ఉన్న వాస్తవ పరిస్థితులను గమనించి వివిధ శాఖల అధిపతులు ఉద్యోగసంఘాలతో చర్చించి, పీఆర్సీ, బదిలీలతొపాటు ఇప్పుడున్న లోటుపాట్లు కూడా వివరించి ఉద్యోగులను విశ్వాసంలోకి తీసుకొని వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉంది.

మౌలిక సదుపాయాలకన్నా, వ్యవస్థను శేత్ర స్థాయిలో నడిపించే సిబ్బంది పాత్ర చాలా ముఖ్యం అని గుర్తించి కట్టుదిట్టంగా పని చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ముఖ్యమంత్రి గారు పదేపదే చెపుతున్న అవినీతికి అంతం, జవాబుదారీ పాలన గురించి అధ్యనయం చేసి గాడిలో పెట్టవలచిన సమయం ఆసన్నమైంది. లేని పక్షంలో జగన్ గారి శ్రమ బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

– బొంతు బ్రాడ్కాస్టింగ్ కంపెనీ

# రానున్న మూడు రోజులపాటు... వర్షాలు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** రానున్న మూడురోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెలంగాణలోని ఎన్నికల ప్రచారానికి అంతరాయం ఏర్పడే అవకాశాలున్నాయి. హైదరాబాద్ నగరంలోని ఆరు జోన్లు చార్మినార్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి పరిధిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం వేళల్లో నగరంలో పొగమంచు వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.



హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 18-20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 30-32 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది.

మరోవైపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు గాలులలో సగటు సముద్ర మట్టం వద్ద నుండి ఏర్పడిన ద్రోణి శ్రీలంక నుంచి నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోంది. తమిళనాడు తీరానికి ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టము నుంచి 3.1 కి.మీ ఎత్తు వరకు ఉన్న ఉపరితల ఆవర్తనము కొనసాగుతోంది. వీటి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# 25 నుంచి మోడీ తెలంగాణ...



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో బీజేపీ ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది.

నవంబర్ 25న మహేశ్వరం, కామారెడ్డి సభల్లో పాల్గొంటారు. నవంబర్ 26న తూప్రాన్, నిర్మల్, 27న మహబూబాబాద్, కరీంనగర్ ప్రచార సభల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే రోడ్‌షోకు హాజరవుతారు. ప్రధాని మోడీతో ప్రచార సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారని బీజేపీ వర్గాలు తెలిపాయి.

**అవినీతిలో బీఆర్ఎస్ టాప్ : ఫడ్నవీస్**

కేసీఆర్ సర్కారుపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లూటీ చేసిందన్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ఫడ్నవీస్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందన్నారు. అవినీతిలో ఒలింపిక్స్ నిర్వహిస్తే అన్ని పథకాలు బీఆర్ఎస్ పార్టీకే వస్తాయని, తెలంగాణలో అంత అవినీతి జరిగిందన్నారు. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూశారని.. మొదట టీఆర్ఎస్ అని, ఇప్పుడు బీఆర్ఎస్ అని మారిందన్నారు. దీనికి బదులు ఎఫ్ఆర్ఎస్ అని ఫ్యామిలీ రాజ్ సమితి అని పేరు పెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. దళిత సీఎం అని కేసీఆర్ మోసం చేశారని, దళితుల పేరు చెప్పి పథకాలు తీసుకొచ్చి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామనే హామీని విస్మరించారని మండిపడ్డారు. తాను మహారాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ నదీ జలాలను విడుదల చేయాలని కోరారని.. పక్క రాష్ట్రం తెలంగాణకు నీటిని విడుదల చేశామని, అయితే ఈ నీటిని వ్యవసాయానికి కాకుండా అవినీతికి వాడుకుంటాడని నాకు అప్పుడు తెలియదని ఫడ్నవీస్ ఆరోపించారు. బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడుతోందన్నారు. కేసీఆర్ తనను తాను ప్రమోట్ చేసుకునేందుకు ప్రకటనల కోసం భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తున్నాడని విమర్శించారు.

# తెలంగాణాలో-ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచార జోరును పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, మల్లిఖార్జున ఖర్గే లాంటి కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, మరోసారి ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు నవంబరు 24న రానున్నారు. మూడు రోజుల్లో పది నియోజక వర్గాల ప్రచార సభల్లోనూ, ర్యాలీల్లోనూ పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు పాలకుర్తి, మధ్యాహ్నం 2 గంటలకు హుస్నాబాద్, సాయంత్రం 4 గంటలకు ధర్మపురి, 25వ తేదీన పాలేరు, ఖమ్మం, వైరా, మధిర నాలుగు నియోజక వర్గాలల్లో ప్రచారం నిర్వహిస్తారు. 25 రాత్రికి ఢిల్లీ వెళ్లనున్న ప్రియాంక గాంధీ, 27ఉదయం తిరిగి వస్తారు. ఉదయం 11 గంటలకు మునుగోడు, మధ్యాహ్నం 2 గంటలకు దేవరకొండ, 4 గంటలకు గద్వాల్ ప్రచార సభల్లో ప్రియాంక గాంధీ పాల్గొని ప్రచారం చేస్తారు.

రాహుల్ గాంధీ పర్యటన వివరాలు:



నవంబర్ 24 నుంచి 26వ తేదీ వరకు రాహుల్ గాంధీ తెలంగాణాలో ప్రచారం నిర్వహించనున్నారు. 24న జుక్కల్, మెదక్, తాండూరు, ఖైరతాబాద్‌లల్లో రాహుల్ గాంధీ ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరనున్నారు రాహుల్. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ గ్యారంటీలు, మేనిఫెస్టోను ప్రజలకు మరింతగా వివరించనున్నారు.

ఇప్పటికే ఈ ముగ్గురు రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్దులను గెలిపించాలని కోరారు. నవంబర్ 19న కొమురం భీం ఆసిఫాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొన్న ప్రియాంక గాంధీ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షలు ఉద్యోగాలు తీస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, బీఆర్ఎస్, బీజేపీలపైనా విమర్శలు గుప్పించారు.

# తెలంగాణాను అప్పులపాలు చేశారు - కోదండరాం



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** పనిరాని పథకాలతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. రూ.30 కోట్లతో పూర్తయ్యే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయాన్ని రూ.1.50 లక్షల కోట్లకు పెంచి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు.

ఈ ఎన్నికలు తెలంగాణ ఆత్మగౌరం, సీఎం కేసీఆర్అహంకారానికి మధ్య జరుగుతున్నాయని టీజేఎస్ ఛైర్మన్ కోదండరాం అన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించి ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలని ప్రజలను కోరారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ, తెలంగాణ సమాఖ్య-జాగో తెలంగాణ, భారత్ బచావో సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

1200 మంది బిడ్డల ప్రాణ త్యాగలతో వచ్చిన తెలంగాణ ఈ రోజు కేసీఆర్ కుటుంబ పాలనలో బంధి అయిపోయిందని కోదండరాం ఆవేదన వ్యక్తం చేసారు. ప్రశ్నించే గొంతులను ఆయన నొక్కేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ సరిగా లేదని చెప్పినందుకే తనపై కక్ష సాధించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో ఆడుకుంటుందని మండిపడ్డారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా పదేళ్లుగా నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. పేపర్ లీకేజీలపై ఒక్కమాట కూడా మాట్లాడని మంత్రి కేటీఆర్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే నోటిఫికేషన్లు వేస్తామనడం సిగ్గుచేటన్నారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించి కేసీఆర్తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మరో ఐదేళ్లు తిప్పలు తప్పవని హెచ్చరించారు.

# అసలు ఏజి దగ్గర కాలీ పెట్టి, ఆ తాళం మాత్రం ఏఏజి దగ్గర ఉంది-వర్ల

**ఒక పనికిమాలిన, చెత్త న్యాయవాది పొన్నవోలు సుధాకర్. న్యాయవాద వృత్తికే కలంతం తీసుకువస్తున్న వ్యక్తి సుధాకర్. అసలే కోతి.. కల్లు తాగి.. గంతులేస్తున్నట్లు ఉంది అతని వ్యవహారం అని అన్నారు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేత వర్ల రామయ్య.**



**మంగళగిరి:** బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ..పొన్నవోలు తన పరిధి దాటి మాట్లాడుతున్నాడు. ఏ అడ్వకేట్ జనరల్ కూడా బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడటం నేను చూడలేదు. ఎందుకురా చంపావు అని మొద్దు శ్రీనుని అడిగితే మా బావ కళ్ళలో ఆనందం చూడటానికి అన్నట్లు ఎందుకయ్యా చిందులేస్తున్నావు ఏఏజి అంటే జగన్ మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూడాలని అన్నట్లు ఉంది పొన్నవోలు వ్యవహార శైలి. నిజంగా జగన్ మోహన్ రెడ్డి కళ్ళల్లో ఆనందం చూడటమే నా లక్ష్యం..దాని కోసం న్యాయవాద వృత్తినైనా భంగపరుస్తా అని నువ్వు అనుకుంటే వెంటనే నీ పదవికి రాజినామా చేసి వైకాపా చొక్కా వేసుకొని రా..రాజకీయంగా ఫైట్ చెయ్ దమ్ముంటే. ఏఏజి పదవి అనేది ఎక్కడా లేదు. అసలు ఆ పదవి రావటమే ఎక్కువ నీకు. అసలే ఏజి దగ్గర కాలీ పెట్టి ఉంటే దాని తాళం మాత్రం ఏఏజి దగ్గర ఉంది. అడ్వకేట్ జనరల్‌కి మన రాజ్యాంగంలో ఉన్నత స్థానాన్ని కల్పించారు. 175 ఎమ్మెల్యేలు ఉంటే 176 ఎమ్మెల్యేగా ఉంటాడు. ప్రభుత్వానికి న్యాయపరమైన వ్యవహారాలను శాసనసభలో కూర్చొని తెలియజేసి అత్యున్నత అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తే.. ఈయన బహిరంగంగా ప్రెస్ మీట్‌లు పెట్టి కరడుకట్టిన వైకాపా కార్యకర్తలా మాట్లాడుతున్నాడు. ఏఏజి ప్రెస్ మీట్ పెట్టటానికి నిందుతుడికి శిక్ష పెట్టాటానికి ఏం సంబంధం ఉంది? సంజయ్ కు గైడ్ లైన్స్ ఇవ్వాల్సింది పోయి ప్రెస్ మీట్ లు పెడుతున్నావు. ఏజి శ్రీరామ్ కు పదవిని అలంకరణగా ఇచ్చి తన కాళ్ళ దగ్గర కూర్చునే, తన జోబులో వ్యక్తి అయిన పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏఏజి పదవిని ఇచ్చాడు జగన్ రెడ్డి. ప్రజలు జీతాన్ని ఇస్తుంటే జగన్‌కు, వైకాపా పార్టీకి సేవ చేయటం, హైదరాబాద్, ఢిల్లీ పోయి ప్రెస్ మీట్‌లు పెట్టిటానికి ఏ అధికారం ఉంది పొన్నవోలు సుధాకర్ రెడ్డికి? నీకు సిగ్గు ఉండాలి. న్యాయమూర్తి తీర్పును తప్పుపట్టవద్దని మేము అనటం లేదు. కానీ కోర్టులో యువర్ హానర్ ని మర్యాదగా మాట్లాడి బయట ఏక వచనంలో మాట్లాడటం సిగ్గు చేటు. పొన్నవోలు టార్గెట్ కేసు కాదు, అతని టార్గెట్ చంద్రబాబు గారు కాదు. హైకోర్టు చివాట్లు పెడితే సిగ్గుతో తలవంచుకోవలసినది పోయి ఎగిరెగిరి నాట్యం చేస్తున్నావు. సబ్ కాంట్రాక్టర్ లు తప్పు చేస్తే అది చంద్రబాబుకి ముడిపెడతావు అని అడిగింది కోర్టు నిన్ను. ఒక ముద్దాయిని ఇంతలా హింస పెడతారా? 24గం గడవక ముందే హైకోర్ట్ తీర్పుపై సుప్రీం కోర్టులో పిటిషన్ వేసారు అంటే నీ లక్ష్యం సత్యం కాదని చంద్రబాబే అని అర్ధమవుతుంది. జగన్ రెడ్డి కూడా ఉదాసీనంగా ప్రజల డబ్బును వీరికి ఇస్తున్నారంటే దాని అర్ధం రేపు అయన కేసులను వాదించుకోవటానికే. ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ ఢిల్లీ వెళ్ళాలి.. అలాంటిదీ నువ్వు ఎందుకు వెళ్ళావు? సీక్రెట్ అకౌంట్‌లోకి డబ్బులు వచ్చాయని అంటున్నావు.. నీకు దమ్ము, సిగ్గు, లజ్జా, మానం ఉంటే నేను పార్టీ ఆఫీసులోనే ఉంటా ఓపెన్ డిబెట్‌కి వస్తావా? లేకా పిచ్చి మాటలు పిచ్చి కుక్కలా మాట్లాడటమేనా? నిజంగా వాటి మీద నీ దగ్గర ఆధారాలు ఉంటే కోర్టుకి ఎందుకు చూపించలేదు? 73ఏళ్లు ఉన్నవారికి కేసులు లేవని నాట్యం చేస్తున్నావు నువ్వు న్యాయవాదివా? ఎంతోమంది మహానుభావులు అడ్వకేట్ జనరల్‌గా చేసారు కాని ఇంత దిగజారుడుతనంగా వ్యవహరించలేదు. నీ ప్రతీ నాట్యానికి ఖరీదు కడుతున్నాం.. నువ్వు తప్పుడు కేసుల్లో కొట్టేసిందంతా కక్కింస్తాం గుర్తుపెట్టుకో.

**జాతి సంపద చంద్రబాబు పై అక్రమ కేసులు పెడతారా?**

చంద్రబాబు గారు దేశ సంపద అని ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు అన్నారు. అలాంటి వ్యక్తిపై అక్రమ, దొంగ కేసులు పెడతారా? నువ్వు ఎగిరి ఉమ్ము వేస్తే సూర్యుడిలాంటి చంద్రబాబు గారికి ఏమవదు. నీ మొహం మీదే పడుతుంది. అసలు నీ లాంటోడిని మరలా ఏఏజిగా కొనసాగించి నిన్నే జగన్ రెడ్డి అక్రమ కేసుల్లో నాట్యమాడిస్తే ఎలా ఉంటదో అని నా ఆలోచన ఉంది. దీనిపై చంద్రబాబు గారికి మాట్లాడుతా. రేపు జగన్ రెడ్డి అధికారం నుంచి దిగిపోయి కోర్టు మెట్లెక్కుతాడు. అవినీతి అంటే పొసకని వ్యక్తి చంద్రబాబు అయితే అవినీతి అంటే ప్రాణం జగన్ రెడ్డి. ఏఏజి పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయబోతున్నామని తెలియజేశారు. న్యాయవాదులపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా ఉరుకోబోమన్న సంజయ్ దగ్గరకు కూడా ఇదే ఫిర్యాదు చూపి సుధాకర్ రెడ్డిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో అడుగుతామని అన్నారు.

# ప్రజాస్పందన ఓర్వలేక వైసీపీ విమర్శలు

- జగన్ రెడ్డి డైరక్షన్ లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదు కుట్ర
- టీడీపీ - జనసేన ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు అందిస్తామంటే వైసీపీ నేతలకు నొప్పేంటి?
- నిమ్మల రామానాయుడు

**మంగళగిరి:** భవిష్యత్ గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్ రెడ్డి, ఆయన గుమాస్తా సజ్జల అవాకులు, చెవాకులు పేలుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......సీఎం జగన్ రెడ్డి డైరక్షన్ లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదు చేస్తున్నారు. పీల్డ్ ఆఫరేటింగ్ ఏజెన్సీ ద్వారా వాలంటీర్ల నుంచి ప్రజల వ్యక్తిగత వివరాలు చట్టవిరుద్దంగా సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంతా రామ్ ఇన్ఫోటెక్ కి పంపిస్తున్నారు, దీనికోసం రూ. 270 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రజల డేటా వైసీపీ చోరీ చేస్తూ టీడీపీపై ఆరోపణలు చేయటం సిగ్గుమాలిన చర్య.

భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సంక్షేమం గురించి ప్రజలు చెప్తుంటే జగన్ రెడ్డి, సజ్జలకు భయమెందుకు? అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేల ఆర్దిక సాయం చేస్తామంటే మీకు వచ్చిన నొప్పేంటి? జగన్ రెడ్డి రైతు భరోసా కింద ఏడాదికి రూ. 13,500 ఇస్తామని చెప్పి కేవలం రూ. 7500 ఇస్తున్నారు, అది కౌలు రైతులకు వర్తింపజేయటం లేదు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళకు ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ నెలకు రూ. 1500 చొప్పున ఏడాదికి రూ. 18 వేలిస్తామంటే మీకు వచ్చిన భాధేంటి? ఇంట్లో ఎంతమంది విద్యార్దులున్నా ఒక్కొక్కరికి అమ్మఒడి రూ. 15 వేలు అని జగన్ రెడ్డి ఒక్కరికే పరిమితం చేశారు. అది కూడా రూ. 14 వేలు, 13 వేలే ఇస్తున్నారు. తల్లికి వంధనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్దులు చదువుకుంటున్నా ఒక్కొక్కరికి ఏడాది రూ. 15 వేలిస్తామంటే మీకు బెదురెందుకు? వైసీపీ పాలనలో విపరీతంగా నిత్యవసర ధరలు పెంచారు, గ్యాస్ ధర రూ. 1200 పైనే ఉంది, దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తాం, పేదవాడి వాహనం ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామంటే మీకు వచ్చిన ఇబ్బందేంటో చెప్పాలి. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, ప్రతి ఏటా మెగాడీఎస్సీ అని మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగులను జగన్ రెడ్డి వంచించారు. పరిశ్రమలు, పెట్టుబడులు తరిమేశారు. యువగళం పథకం ద్వారా ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3 వేల చొప్పున ఏడాదికి రూ. 36 వేలు ఇస్తామంటే మీకు వచ్చిన సమస్య ఏంటి? టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. జనాభాలో సగం ఉన్న బీసీలు వైసీపీ పాలనలో అన్ని విధాల అన్యాయాలకు గురవుతున్నారు. బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 16800 రాజ్యాంగ బద్ద పదవుల్ని దూరం చేసిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి. చరిత్రలో ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి చేయలేదు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు, ఆధరణ పథకం నిలిపేశారు.బీసీల రక్షణ చట్టం తెస్తామంటే జగన్ రెడ్డి, సజ్జలకు వచ్చిన సమస్య ఏంటో చెప్పాలి. పూర్ టు రిచ్ పథకం కింద పేదల్ని ధనికుల్ని చేసే పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ఇంట్లో ఏ వయస్సు వారు ఎంతమంది ఉన్నారో, వారికి ఏ సంక్షేమ పథకాలు అందిస్తామో మాత్రమే చెప్తున్నాం. తప్ప వ్యక్తిగత వివరాలు తీసుకోవటం లేదు.

టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తామని చంద్రబాబు, పవన్ సంతకాలతో కూడిన బాండ్లు అందిస్తున్నాం. ఇదంతా పారదర్శంగా డిజిటల్ గా అప్లోడ్ చేస్తున్నాం, ఇందులో తప్పేంటో జగన్ రెడ్డి, సజ్జల చెప్పాలి? 2024లో టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బాండ్లు రిజిష్ట్రేషన్ చేసుకున్న వారి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేయటం జరుగుతుంది. వైసీపీ పాలనలో నిత్యవసర ధరలు, పెట్రోల్, గ్యాస్, డీజీల్, ఆర్టీసీ రేట్లు పెంచారు, డ్రైనేజీ, చెత్త పన్ను వంటి వాటితో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్తున్నారు. 300 యూనిట్లు విద్యుత్ వినియోగం దాటిందని, కారు ఉందని, హౌస్ మ్యాపింగ్ చూపించటం లేదని ఫించన్లు, రేషన్ కార్డులు తొలగించారని ప్రజలు మా వద్ద వాపోతున్నారు, పండుగ కానుకలు, అన్న క్యాంటీన్ వంటి సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి రద్దు చేశారు. నాలుగున్నరేళ్లలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలు దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ గ్యారెంటీ మ్యానిఫెస్టో రూపోందించాం.

టీడీపీ జనసేన మిని మ్యానిఫెస్టోకే వైసీపీ నేతలు భయపడితే పూర్తి మ్యానిపెస్టో వస్తే వైసీపీ నేతలు రాష్ట్రం వదలి పారిపోతారు. పేదలకు పెత్తందారులకు మద్య యుద్ధం అని జగన్ మాట్లాడటం విడ్డూరం. దేశంలోని 29 ముఖ్యమంత్రుల్లో జగన్ రెడ్డి అత్యంత ధనవంతుడు, 28 మంది ముఖ్యమంత్రుల ఆస్తులు కలిపినా జగన్ ఆస్తులకు సరిపడవు. జగన్ రెడ్డి అబద్దాల పుట్ట, టీడీపీ మ్యానిఫెస్టో వెబ్ సైట్లో తొలగించామనేది పూర్తిగా అబద్ధంగా, సీఈవో ఆంధ్ర వెబ్ సైట్లో ఇప్పటికీ ఉంది. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఆ అబద్దాలను కొనసాగిస్తు ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్రిస్తున్నారు. జగన్ రెడ్డిది మోసకారి సంక్షేమం పైన బటన్ నొక్కి రూ. 10 ఇచ్చి కింద బటన్ నొక్కి రూ. 100 లాక్కుంటున్నారని ప్రజలే చెప్తున్నారు. జగన్ ని ఎప్పుడూ గద్దె దింపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. వైసీపీ మ్యానిఫెస్టోను అమలు చేసింది కేవలం 15 శాతం మాత్రమే.

ప్రత్యేక హోదా, జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, కాపు కార్పోరేషన్ కి ఏడాది రూ. 2 వేల కోట్లు హామీలు ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలి. 5 ఏళ్లలో 25 లక్షల ఇళ్లు కడతామని అన్నారు, నాలుగున్నరేళ్లలో కనీసం 2 లక్షల ఇళ్లు కూడ కట్టలేదని ప్రభుత్వ లెక్కలే చెప్తున్నాయి. మద్య నిషేదం అని మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి రూ. 38 వేల కోట్లు అప్పులు తెచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు భవిష్యత్ గ్యారెంటీపై మాట్లాడే హక్కు లేదు. గడగడపకు వైసీపీ కార్యక్రమంలో మహిళలు వైసీపీ నేతల్ని చీపుళ్లతో కొదుతున్నారు, వైసీపీ మంత్రుల ముఖాలపై ప్రజలు తలుపులు వేస్తున్నారు. ప్రజలకు భద్రత, భరోసా ఇచ్చేందుకే బాబు ష్యూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమం ఇది వైసీపీకి ఎందుకు తప్పుగా కనపడుతుందో సమాధానం చెప్పాలని రామానాయుడు నిలదీశారు.

rajadhanivartalu.com
9440662699

**S RICE TRADERS**
**Vijayawada**
**9849741984**

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan